నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వనపర్తి

శుక్రవారం 3 నవంబర్ 2023 | FRIDAY, NOVEMBER 3, 2023 | WANAPARTHY | పేజీలు PAGES : 12


అసెంబ్లీ ఎన్నికల్లో నామినేషన్ల స్వీకరణకు వేళైంది. శుక్రవారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్నది. ఈ నేపథ్యంలో నామినేషన్ల పర్వం మొదలు కానున్నది. 9వ తేదీన దివ్యమైన ముహూర్తం ఉండడంతో ఆ రోజు పెద్ద ఎత్తున వేసేందుకు ఫిక్స్ అయ్యారు. అభ్యర్థుల జాతక బలం మేరకు తేదీలు, టైం మేరకు మంచి ఘడియలు చూసుకుంటున్నారు. మరికొందరు సెంటిమెంట్ ప్రకారం వేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. ఒక్కొక్కరూ నాలుగైదు సెట్లు దాఖలు చేసే అవకాశం ఉన్నది. 10 వరకు స్వీకరించి.. 13న పరిశీలన చేసి, 15వ తేదీ వరకు ఉపసంహరణకు ఈసీ గ డువు విధించింది. 30న పోలింగ్, డిసెంబర్ 3న కౌంటింగ్ ప్రక్రియ కొనసాగనున్నది. ఇప్పటికే ఆయా నియోజకవర్గాలకు ఈవీఎంలు చేరగా.. ఆయా జిల్లాల కలెక్టర్లు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 3,021 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు అధికారులు గత ఎన్నికలకంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 517 పోలింగ్ కేంద్రాలు (107 సమస్యాత్మకం), నాగర్‌కర్నూల్‌లో 817 (276 సమస్యాత్మకం), వనపర్తిలో 541 (302 సమస్యాత్మకం), నారాయణపేటలో 553 (212 సమస్యాత్మకం), జోగుళాంబ గద్వాల జిల్లాలో 593 పోలింగ్ కేంద్రాలు (306 సమస్యాత్మకం) ఏర్పాటు చేశారు. ఇకపై అభ్యర్థులు ఖర్చు చేసే ప్రతి పైసా , లెక్కా పత్రమంతా అధికారుల చేతుల్లోనే ఉండనున్నది.

- మహబూబ్‌నగర్, నవంబర్ 2
(నమస్తే తెలంగాణ ప్రతినిధి)

# నామినేషన్లకు వేళాయె..

- నియోజకవర్గాలకు చేరిన ఈవీఎంలు
- సర్వం సిద్ధం చేసిన ఆయా జిల్లాల కలెక్టర్లు
- అభ్యర్థుల లెక్కాపత్రమంతా ఇక ఆఫీసర్ల చేతుల్లో..

వివరాలు 4లో..

- నేడు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల
- అభ్యర్థుల నామినేషన్ల దాఖలు షురూ..
- స్వీకరించనున్న రిటర్నింగ్ ఆఫీసర్లు
- 10 వరకు స్వీకరణ.. 13న పరిశీలన
- 15న ఉపసంహరణకు గడువు
- 9న నామినేషన్లకు శుభ ముహూర్తం
- 30న పోలింగ్.. డిసెంబర్ 3న ఫలితాలు





వాల్మీకి ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

## వాల్మీకులు కార్యదక్షులు

- ఎస్టీ రిజర్వేషన్ సాధించుకుందాం
- బోయలు రాజకీయంగా ఎదగాలి
- వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- వనపర్తిలో వాల్మీకుల ఆత్మీయ సమ్మేళనం
- పాల్గొన్న మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి

8

'వాల్మీకులు కార్యదక్షులు.. తెలంగాణ కోసం ఢిల్లీ మెడలు ఎలా వంచామో.. ఎస్టీ రిజర్వేషన్ కోసం కూడా అలాగే సాధించుకుందాం.. బోయలు రాజకీయంగా ఎదగాలి' అని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయ ఆవరణలో గురువారం నిర్వహించిన వాల్మీకుల ఆత్మీయ సమ్మేళనంలో మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి మంత్రి పాల్గొన్నారు.

-వనపర్తి, నవంబర్ 2


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

## కాంగ్రెస్, బీజేపీలను తరిమికొట్టాలి

- సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌కు శ్రీరామరక్ష
- రానున్న రోజుల్లో ఆత్మకూరుకు పూర్వవైభవం
- 6న సీఎం సభను జయప్రదం చేయాలి
- మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

వివరాలు 8లో..

కొల్లాపూర్ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీరం



## కొల్లాపూర్‌పై గులాబీ జెండాను ఎగరేద్దాం

- జూపల్లిని శాశ్వతంగా ఇంటికి పంపుదాం
- ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి
- బీఆర్‌ఎస్‌లో భారీగా చేరిన వివిధ పార్టీల కార్యకర్తలు

వివరాలు 8లో..

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్
- ఎస్పీ రక్షితామూర్తితో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్
- ఎన్నికల వ్యయ పరిశీలకులుగా రాజేంద్రసింగ్

2

## నామినేషన్ల స్వీకరణకు సర్వం సిద్ధం


నామినేషన్ స్వీకరణకు ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ